కథ

# విడని తోడు

సత్యవాడ సోదరీమణులు

వంటింట్లో పని ముగించుకుని పుస్తకాల అలమార తెరచింది. చదవ వలసిన పుస్తకాలన్నీ చందన ఎప్పుడెప్పుడు తమవైపు దృష్టి సారిస్తుందా అన్నట్లు ఆమెకోసం ఎదురుచూస్తున్నాయి. దేనిని తన చేతుల్లో తీసుకోవాలో, తనకు లభించిన ఈ కొద్దిపాటి సమయాన్ని ఎలా ఉపయోగించుకోవాలో అని అంతుచిక్కని చందన అన్నింటినీ చూస్తూ అలానే నిలబడిపోయింది.

'తన పని ఏది చేసుకున్నా వాసు స్కూలునుండి వచ్చేలోగానే.' చందన ఈ ఆలోచనల్లో ఉండగానే కాలింగ్‌బెల్ మోగింది. వెళ్లి తలుపు తెరచింది.

"అరే, కల్పనా, నువ్వా?" స్నేహితురాల్ని ఆశ్చర్యంగా చూసింది.

"అవునే. పిక్నిక్‌కు నేను కూడా వెళ్లడంలేదు. పద కాసేపు కబుర్లు చెప్పుకుందాం." చందన చేయి పట్టుకొని చకచకా లోపలికి నడిచింది కల్పన.

"నువ్వెందుకు ఆగిపోయినట్లు?" సోఫాలో కూర్చోగానే అడిగింది చందన.

"నీకు తెలుసు...మనం మిత్రబృందంగా ఎంతమందిమి ఉన్నా నువ్వే నా ప్రాణస్నేహితురాలివి" అని 'నీవు లేక నేను లేను' పాటందుకుంది.

చందన ముఖంలో చిరునవ్వు చూసేసరికి కల్పన మనసు తేలికపడింది.

ఏమిటో పిచ్చి చందు. పిక్నిక్‌కి వెళ్లడం కోసం ఎంత ముచ్చటపడిందో. తీరా ఇప్పుడు ఇల్లు కదలలేని స్థితి. కాలేజీలో చేరినప్పటినుండి ఏ ప్రోగ్రాం అయినా ఇలానే మిస్సవుతోంది. ఎవరైనా అత్తారింట్లో అడుగుపెట్టాక ఇంటికి అంకితమయిపోతారు గానీ చందూ మాత్రం సర్దాగా ఆడుతూ పాడుతూ గడపవలసిన కాలేజీ జీవితంలోనే ఇన్ని బాధ్యతలు మోస్తోంది.

కల్పన ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ దిగ్గున లేచింది చందన.

"ఏమిటి, తల్లీ, ఎక్కడ కా వరుగు?"

"వాసు వచ్చేశాడు."

ఎలా గమనించిందో? ఇంతటి ఆపేక్ష ఉంది కనుకనే అన్ని సరదాలు పణంగా పెట్టి ఆనందంగా గడుపుతోంది.

వాసును పెనవేసుకుని లోపలికి తీసుకొచ్చింది. మరుక్షణం చందన



లోకమే వేరయిపోయింది. అర్థం కాని భాషలో వాసు చేసే గొడవకు, సైగలకు అర్థాలు వెదుకుతూ అనునయంగా ఆ పిల్లవాడ్ని సముదాయిస్తోంది. అన్నం తినిపించింది. బట్టలు మార్చి "కాసేపు నిద్రపోవాలి. లేచాక ఎంచక్కా మనిద్దరం ఆడుకుందాం." నచ్చచెప్పింది. కళ్లతో, చేతులతో ఏవో విన్యాసాలు చేస్తూ కోపం ప్రదర్శించాడు. తమ్ముడు రక్కినా, తన్నినా చందన రవ్వంతకూడా నొచ్చుకోదు. స్కూలు కెళ్లినపుడు తప్ప ఎప్పుడూ తను వాసు పక్కన ఉండవలసిందే. ఆ అమాయకపు చేష్టలన్నీ ఆనందంగానే భరిస్తుంది. బుజ్జగించి వాడిని తన దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. నిజానికి బడిలో, అమ్మఒడిలో నేర్చుకున్న దానికన్నా అక్క సహచర్యంలోనే వాసు కొంతవరకూ మనిషి కాగలుగుతున్నాడంటే అతిశయోక్తి కాదు. ఆమెకు సర్వస్వం వాడే. వాడికోసం ఏం చెయ్యాలో అని అహర్నిశలూ ఆలోచిస్తుందే తప్ప మరోవైపు బుద్ధి పోనీయదు. అందుకే వయసుతోపాటు ఎదగని వాడి మనసులో ఒదిగిపోయింది. ఎంత పేచీ పెడుతున్నా పంతంతో ఎలాంటి అల్లరి పనులు చేస్తున్నా అక్క కళ్లతో వారిస్తే చాలు... బుద్ధిమంతుడిలా చేతులు కట్టుకొని నిలబడతాడు.

"అలా చూడు. కల్పనక్క వచ్చిందిగా. మరి కాసేపు మేమిద్దరం కబుర్లు చెప్పుకోవాలి. పుస్తకాలు చదువుకోవాలి. మా బంగారు తమ్ముడివి కదా." ముద్దు పెట్టుకుంది. "కాసేపు బజ్జో." పదహారేళ్లు పైబడిన తన గారాల తమ్ముడిని జోకొడ్తోంది. తిరిగి మళ్లా ఏదో అన్నాడు. తమ్ముడి కోరిక అర్థం చేసుకుంది చందన. "ఏయ్ కల్పనా! ఇలా రావే. మా తమ్ముడు నిన్ను పాట పాడమంటున్నాడు" పిలిచింది. కల్పన పాటందుకుంది వాసు నిద్రలోకి జారుకున్నాడు.

కల్పన వాడి మొహంలోకి తదేకంగా చూస్తుండిపోయింది. మాయంకాని పసితనపు ఛాయలు, జీవనగమనంతో పనిలే దన్నట్లు మొలుచుకొచ్చిన నూనూగు మీసాలు. మగవారిలో ఇంతటి సౌందర్యానికి తావుందా అన్నట్లు ప్రతీ అవయవంలోనూ పోగుపోసుకున్న అందం ఆమెను అయోమయంలో పడేసింది.

"ఏమిటే అలా చూస్తున్నావు? టీ తసుకో."

స్నేహితురాలి మాటకి ఉలిక్కిపడింది. "ఓ... ఎంతలో తయారుచేశావే."

"ఏం లేదు...నువ్వే వాసును చూస్తూ కాలం మర్చిపోయావ్."

"అవునే చందూ!" తన మనసులోనిమాట స్నేహితురాలితో అంది.

"నిజమేనే. నేనూ అలానే ఆలోచిస్తాను. ఈ ప్రపంచంతో సంబంధం లేదు వీడికి. మా వాసే కనక మామూలు మనిషై వుంటే నువ్వన్నట్లు నవమన్మథుడిలా ఉండేవాడు. వాడికంటూ ఒక జీవితం ఉంటే ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి అమ్మానాన్నలని ఎంత సంతోష పెట్టేవాడో. తలచుకునే కొద్దీ తరుముకొస్తుందే దుఃఖం" క్షణంలో చందన కళ్లు నీళ్లతో నిండిపోయాయి.

"సారీ! నేను నిన్ను బాధపెట్టాను. లే! హాల్లోకి పోయి కాసేపు పుస్తక ప్రపంచంలో విహరిద్దాం." సున్నితంగా నెచ్చెలి కళ్లు తుడిచింది.

ఆ పూటంతా స్నేహితురాలితో గడిపింది.

"ఇంక వెళ్లొస్తానే చందూ"

"సరేలే! నువ్వు మాత్రం ఎంతని కంపెనీ ఇవ్వగలవు. నాకోసం పిక్నిక్ మానుకున్నావు."

"ఆ మాటే అనొద్దంటాను. నీ, నా పక్కనపెడితే మనం అవుతామే. నేను వెళ్తాను అంటున్నది మా తాతయ్యకూడా ఇంట్లో ఒక్కడే ఉండలేడని. అమ్మానాన్న ఏ రాత్రికో వస్తారు. నే కళ్లపడేవరకూ... ఊరికే బెంగపడిపోతాడు తాతయ్య. నిజానికి మీవాళ్లు వచ్చేవరకూ ఇక్కడే ఉండిపోవాలనిపిస్తుంది."

"చాల్లేవే. మరీ చెబుతున్నావు. నీకు మాత్రం ఎలా కుదురుతుంది. ఒకరి జీవితంలో వెలితిని మరొకరు తీర్చేయడం తేలికా!" చందన పేలవంగా నవ్వింది.

"పిక్నిక్ పేరుతో ఈ సమయమంతా నాతో గడిపావు. నిర్మలమైన నీ స్నేహం నా మనస్సును ఆర్ద్రం చేస్తోంది" అంది.

"పిచ్చి చందూ! నేనేం చెయ్యగలుగుతున్నానే. నువ్వు పిక్నిక్‌కి రావడం లేదు అనుకున్నానే తప్ప నిన్ను ప్రాణంగా అభిమానించే బావ పెళ్లి మిస్ అయ్యావనుకోలేదు. నువ్వు పక్కనుంటే గాని పెళ్లి చేసుకోనని మీ బావ పట్టుపట్టా డన్నావు. అలాంటిది ఇంటికే కట్టుబడిపోయావు."

"అబ్బబ్బ పదే పదే అలా అనకే. అమ్మో, నేనో వాసుకోసం ఉండాలిగా! అమ్మయితే నన్ను, నాన్నను వెళ్లమంది. కాని నువ్వెళ్లితేనే వాళ్లకి చేదోడువాదోడుగా ఉంటావు అని నేనే అమ్మను బయలుదేరదీశాను. బావ తెల్లారేసరికి చెవులో ఒకటే పోరు పెట్టేశాడనుకో. ఎంత బతిమాలినా వినిపించుకోడే. నువ్వు వచ్చితీరా లని, లేకుంటే పెళ్లిపీటలమీద కూర్చోనని

## రాణే నా ప్రాణం!

అంటున్నాట్ట 'కంపెనీ' ఫేమ్ వివేక్ఒబెరాయ్. వివేక్, రాణీముఖర్జీ కలిసి చేసిన 'సాథియా' చిత్రానికి ప్రమోస్ విపరీతంగా వున్నాయి. సెట్ల మీద రాణికీ, వివేక్‌కూ ఏర్పడిన చనువు చూసి యూనిట్ వాళ్లంతా తెల్లబోయేవారట. తనకు ఇంటి నుంచి వచ్చే భోజనాన్ని వివేక్‌కు పంచడమే కాక, స్వయంగా పక్కన కూర్చుని మరీ చేపలు తినిపించేదట రాణి. పరస్పరం "జానూ, స్వీట్ హార్ట్, బేబీ" వగైరా పదాలతో పిలుచుకునేవారట. ఇంతా చెప్పుకోవటం ఎందుకంటే గుర్‌ప్రీత్ అనే అమ్మాయితో వివేక్‌కు నిశ్చితార్థం జరిగిపోయినందుకే. గత డిసెంబర్‌లో ఇద్దరికీ పెళ్లని కూడా అనుకున్నారు. 'సాథియా'



చిత్రంతో వివేక్ మనసు మారిపోయింది. గుర్‌ప్రీత్‌తో నిశ్చితార్థాన్ని రద్దు చేసేసుకుని రాణి వెంట పడ్డాడు "ప్రియురాలా!" అంటూ. ఒక చోట జరిగిన ఫంక్షన్‌లో వివేక్, రాణి దగ్గరికి వచ్చి అందరూ చూస్తుండగా ఆమెను కౌగిలించుకుని ముద్దెట్టుకున్నాట్ట. "మేమిద్దరం గుడ్ ఫ్రెండ్స్‌మి" అనో, మరోటో అంటారనుకుని, ఇదేమిటని అడిగితే, "నేనామెను గాఢంగా ప్రేమిస్తున్నాను. మాది ప్లేటోనిక్ రిలేషన్‌షిప్. ఒక సహకళాకారుడుగా, మిత్రుడుగా, ఒక మానవుడుగా ఆమెను ప్రేమిస్తున్నాను. లవ్ అనేది రకరకాల లెవెల్స్‌లో పని చేస్తుంటుందని మీకూ తెలుసుగా?" అంటున్నాడు హాయిగా. వివేక్ ముఖంలో ఎలాంటి భయాలూ, సంకోచాలూ కనిపించలేదు.

ఎన్.

ఫోనులో పసిపిల్లాడిలా మారాం చేశాడు. నా శుభాకాంక్షలు నీ మనసులో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. మీ జంటను చూడటానికి తొందరలో వస్తాను" అని ఒప్పించి ఫోను పెట్టేశా గాని నా మనసూ ఎంతో చిన్నబోయిందే. నువ్వొచ్చాకే కాస్త మరిచి పోగలిగాను" అంది చందన.

స్నేహితురాల్ని సాగనంపి తమ్ముడి పనులలో తిరిగి లీనమైపోయింది.

❋ ❋ ❋

"ఏం, తల్లీ, వీడు నీ ప్రాణాలు తోడేశాడా?" గుమ్మంలో అడుగుపెడుతూనే ప్రశ్నించింది తల్లి పద్మావతి.

పద్మావతి ఎప్పుడు వాసు బాధ్యత చందూపై వదలివెళ్లినా ఇలా అడగడం పరిపాటే. అమ్మ అలా ప్రేమగా అడిగినప్పుడల్లా అనిపిస్తుంది... చందనకు పూసగుచ్చినట్టు వాడి వెర్రిమొర్రి చేష్టలన్నీ అమ్మతో చెప్పేయాలి. తనకి వీడి బాధ్యత అప్పగించవద్దని సూటిగా అనేయాలని. మరుక్షణమే వీడు తన తమ్ముడు, వాడికోసం తను ఏమైనా చేయాలి. ఆ కళ్లలోని నిర్మలమైన ప్రేమ, తెలిసీ తెలియక వాడు చేసే పాడుపనుల్లో ప్రతిఫలించే పసితనం తన ఊహల్ని మార్చేస్తాయి. అందుకే తనెప్పుడూ తల్లితో 'ఛ ఛ వాడేం చేస్తాడమ్మా. పాపం నే చెప్పినట్లే వింటాడు' అనేస్తుంది.

"ప్రత్యేకించి అడగాలా. నువ్వడిగితే మాత్రం అది చెబుతుందా. నిద్రలేక ఎర్రబడ్డ దాని కళ్లు చూస్తే తెలీడంలా. పిల్ల ఎలా అలసిపోయిందో. మగబిడ్డ కావాలని ఎదురుచూసి వీడు పుడితే తెగ సంబరపడిపోయాం. దేవుడు వరమిచ్చినట్టే ఇచ్చి ఇదిగో వీడి రూపంలో శాపంగా మార్చాడు. ఈ లేతవయసులో నా చిట్టితల్లికూడా అనుభవిస్తోంది." భార్యని కొర కొరా చూస్తూ అన్నాడు రంజిత్.


ఉబికివచ్చే కన్నీటిని ఆపే ప్రయత్నం చేస్తూ లోపలి కెళ్లిపోయింది పద్మావతి.

"మరీ ఏంటి, నాన్నా! నువ్వు, నీ మాటలు. తమ్ముడేం కావాలని విసిగించడం లేదు. అర్థం కాని అయోమయపు బతుకు అయిపోయి కానీ, తెలిసి ఈ పాడుపనులు చేస్తున్నాడా! ఎంత ఎదిగినా వాడు పసివాడే. నేనలాగే అనుకుంటాను తమ్ముడ్ని. అలసట గిలసట నాకేమీ ఉండవు. ఊరికే భగవంతుడ్ని నిందించడం, అమ్మను కోప్పడ్డం మానేయండి నాన్నా." అనేసి తనూ తల్లి వెనుకే వెళ్లింది.

"ఇంతకీ పెళ్లి ఎలా జరిగిందమ్మా? అత్తయ్యా వాళ్లు ఏమన్నారు. పెళ్లి కూతురు ఎలా వుంది." దిగాలుగా ఉన్న తల్లితో కబుర్లు చెప్పసాగింది.

అమ్మ మూడ్ మార్చగలిగింది కానీ, నాన్న మాటలు తన చెవుల్లో రింగుమంటున్నాయి. తన పట్ల అంత ఆపేక్ష వుంది కనుకనే అన్నీ పసిగట్టేస్తాడు. నాన్న అన్నట్లు తను ఒక్కర్తీ వాడితో వేగలేకపోయింది. చిందరవందర చేసిన వస్తువుల్ని సర్ది డ్రాయింగ్ రూమ్ నీట్‌గా చేసేసరికి వంటింట్లో ఫ్లాస్క్ పగులగొట్టాడు. అలమరలో డబ్బాలన్నీ తిరగదోసి పప్పులన్నీ కలగలుపు చేశాడు. వాటిని వేరు చేయమని ఎల్లమ్మను ఎంత బతిమాలింది. ఎలా అయినా రవ్వంత అర్థం చేసుకుంటాడని కాస్త కోప్పడిందో లేదో దేవుడి దగ్గరకెళ్లి పటాలన్నీ విసిరిపారేశాడు. 'నువ్వు తిడుతున్నావని దేవుడికి చెప్పాలే" పలికీ పలకని మాటలతో తన వైపు గర్వంగా చూశాడు. నాన్నగారిదాకా ఇవన్నీ రాకూడదని తను జాగ్రత్తపడింది. పగిలిన పటాలకు అద్దాలు వేయించి, ఫ్లాస్కుకి రీఫిల్ వేయించి అన్నీ ఎప్పటిలా అమర్చి తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. తనకి విశ్రాంతి లేకపోవడాన్ని నాన్న పోల్చేశాడు. అమ్మమీద ఎగిరిపడ్డాడు. పాపం అమ్మ ఏం చేయగలదు. అమ్మ బాధ వాత్సల్యం, జాలి రూపాల్లో వాసుమీద వర్షిస్తే; నాన్న ఆవేదన వాడిపైన కోపం, ద్వేషం అయి మొలుచుకొస్తుంది. ఇద్దరూ కన్నబిడ్డ ఇలా ఉన్నాడే అని కుమిలిపోతున్నారు. తన వంతు ఊరట తను కలిగించాలి. ఎదురయ్యే కష్టనష్టాలు తనే తట్టుకోవాలి. అందుకు తగిన శక్తిసామర్థ్యాల్ని ప్రసాదించమని ఎప్పుడూ భగవంతుడ్ని వేడుకొంటుంది.

0 0 0




ఏ ఆడపిల్లయినా తనవారిని వదలి అత్తారింటికి కదిలిపోయే తరుణం హృదయాన్ని బరువెక్కిస్తుంది. ఆత్మీయుల కోసం కన్నీరై కరిగిపోతుంది. అదేస్థితిలో ఉంది ఆ నూతన వధువు. తల్లిదండ్రుల్ని విడిచి ఊరే కాదు; దేశాన్నే వదిలిపోతుంది తను. మనసుకు దగ్గరైన వాళ్లందర్నీ కళ్ల నిండుగా చూడటానికైనా, హృదయంలోని ఆత్మీయత మాటలతో పంచుకోటానికైనా మళ్లా తను పుట్టిన దేశంలో కాలు పెట్టడానికి సంవత్సరాలు పట్టవచ్చు. క్షణమే ఒక యుగ మనిపిస్తుంటే ఏళ్లు ఎలా గడపగలదు. తనవా రందరికంటే ప్రాణస్నేహితురాలైన చందనని విడిచి వెళ్లటానికి కష్టంగా ఉంది కల్పనకి. తను దూరమైతే ఒకరకంగా చందన ఒంటరిదైపోతుంది. తమ ఇద్దరి సాహచర్యం అలాంటిది. తనకి పెళ్లి నిశ్చయమైనప్పటినుండి చందనకూడా ఎంత వ్యక్తపరచ కూడదని ప్రయత్నించినా దాగని ఆ భావాన్ని దాచలేకపోతోంది. చందన పరిస్థితిని ఊహించిన కల్పన మనోవేదన మరింతగా ఇనుమడించింది. ఎయిర్‌పోర్ట్‌లో అంతా తనకు వీడ్కోలు చెబుతున్నారు. చందన మాత్రం మౌనంగా స్నేహితురాలి కళ్లలోకి చూస్తూ నిలబడిపోయింది. స్నేహితురాల్ని వాటేసుకుని కన్నీళ్లు పెట్టుకుంది చందన.

"నిజం, కల్పనా, నువ్వు దూరమైపోతున్నావు. ఈ ఒంటరితనాన్ని నేనెలా భరించగలనే." చందన కన్నీరైపోయింది. కన్న కూతురు అత్తవారింటికి వెళ్తున్న బాధ మాయమై కల్పన తల్లి కాంతమ్మకు ఆ స్నేహితురాళ్ల తీరుకి నవ్వొచ్చింది. సున్నితంగా వాళ్లిద్దర్నీ విడదీస్తూ చందనను దగ్గరకి తీసుకుంది. "పిచ్చి పిల్లా! ఈవాళ మా అమ్మాయి వెళ్తోంది. రేపు నీకో మొగుడు రాడా. నిన్ను పూలరథంలో తీసుకెళ్లిపోడా! ఎవరెక్కడ ఉంటేనేం...మీ రిద్దరూ ప్రాణస్నేహితులు" అంది.

తొలిసారిగా చందనలో కన్నెమనసు మేలుకుంది. ఫలితం ఆమె పెదాలపై చిరునవ్వు.

"అదీ! కాబోయే పెళ్లికూతురు ఇలా కళకళా నవ్వాలి." చందన బుగ్గన చిటికేసింది కాంతమ్మ.

ప్రియస్నేహితురాల్ని ఎగరేసుకుని ఆకాశ మార్గాన ఎగిరిపోయాడు ఆ మనోహరుడు. కాంతమ్మ మాటలు చందన కళ్లకు కలలు

నేర్చాయి. ఎదలో చిలిపి ఊహలు రెక్కలు విప్పాయి. తన కోరిక చిగురువేస్తుంటే పెళ్లిచూపులు ప్రహసనాలు ప్రారంభమయ్యాయి. తనని చూసిన వాళ్లలో ఒకరిద్దరు తన ఎదలో వలపు వీణలు మీటారు. అలాంటప్పుడు ఇల్లాలుగా అనుభూతమయ్యే జీవన మాధుర్యాన్ని గుండెలో నింపుకునేది.

బతుకుని పండించే ప్రణయాన్ని పడతి బతుక్కి పరిపూర్ణతనిచ్చే మాతృత్వాన్ని గురించి తీయని తలపులు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసేవి. కళ్యాణఘడియకు కాలం కలిసిరావాలి. చూసివెళ్లిన వారంతా కాస్త ఛాయ తక్కువనో, కట్నం చాలదనో....ఇలా ఏదో వంకన కాదనటంతో చందన రంగుల కలలు ఫలించే తరుణం దూరమైపోతోంది.

❋ ❋ ❋

"పద్మావతి లేదమ్మా?" తలుపు తెరచిన చందనను చూస్తూ అడిగింది మీనాక్షమ్మ.

"అమ్మా, నాన్న గుడి కెళ్లారు...రండి కూర్చోండి."

"నేను అదే అనుకున్నాలే. ఆవిడ ఎప్పుడు ఇంటిపట్టున ఉంటుంది కనుక. 'కుంచమంత కూతురుంటే అన్నీ మంచమ్మీదే కూడు' అన్న సామెత అక్షరాలా నిజమైంది. మీ అమ్మ రత్నంలాంటి కూతుర్ని కని అదృష్టవంతురాలైపోయింది." సోఫాలో [illegible]పడుతూ అంది.

"ఊరుకోండి, పిన్నిగారు. మా అమ్మ అదృష్టమే చెప్పాలి. పగలంతా పని. మా వాసు ఎప్పటికీ [illegible]. రాత్రి పూట అమ్మను నిద్రపోనివ్వడు. ముప్పై ఏళ్లు నిండినా ఎదిగీ ఎదగని మనసుతో ఎదుగూ పొందని బ్రతుకు గడుపుతూ ఇంట్లో [illegible]తుంటే ఆ తల్లి ఆవేదన ఎంతటిది చెప్పగలరు."

"అయ్యోరామా" బుగ్గలు నొక్కుకుంది ఆవిడ.

"ఈ మధ్య నాకోసం కూడా తెగ బెంగ [illegible]తున్నారు."

"ఆహా! ఇంటెడు చాకిరీ చేస్తూ లెక్చరర్‌గా ఆటు ఉద్యోగంతో, ఇటు ట్యూషన్స్‌తో సంపాదించి [illegible]న్నావుగా. నీ విషయంలో ఎందుకమ్మా బెంగ?" వెటకారంగా అంటూ అదోలా నవ్వింది [illegible].


"మీకు ఎగతాళిగా ఉందా, పిన్నిగారూ?"

"కాకపోతే మువ్వు సమర్థించుకుంటున్నావుగానీ, తాళిబొట్టుతో కళకళలాడాల్సిన పిల్లవు. మగరాయుడిలా వీథినపడి ఉద్యోగం చేయడం, ఆ పిచ్చివెధవికి...నే అన్నానని కాదు...ఎంత డబ్బు ఇచ్చినా ఏ పనిమనిషీ చేయని సేవలన్నీ చేయడం."

ఆవిడ మాటలకి ఒళ్లు కంపరమెత్తింది చందనకు. ఆవిడ కళ్లలోకి తీక్షణంగా చూసిందగి.

"నన్ను మింగేసేలా చూస్తావేం? ముప్పై ఏళ్లు ముంచుకొచ్చాయి. పెళ్లిచూపుల పేరు మీద మీ వాళ్లు ఆడుతున్న నాటకాలు తప్ప. కన్నకూతుర్ని అత్తారింటికి పంపాలని వాళ్లకుంటే క్షణాల్లో జరిపించగలరు నీ పెళ్లి. నీకేం తక్కువ. నేనే కాదు, అందరూ నీగురించి ఇలాగే అనుకుంటున్నారు." ఆ పిల్ల ముఖకవళికల్ని గమనిస్తూ చెప్పుకుపోతోంది.

ఉబికే కన్నీటిని అతిప్రయత్నం మీద ఆపుకుంటూ పెదవి కదిపితే తననోట ఏ మాటలు వచ్చేస్తాయో అని మౌనంగా ఉండిపోయింది. ఆవిడ ధోరణి మొదట్లో వెగటుగానే అనిపించినా ఆ మాటల్లో తన తల్లిదండ్రుల నిజస్వరూపాలేవో గోచరించినట్లు అనిపించసాగింది.




తను చెప్పదలచుకున్నది పూర్తయ్యాక "ఇక వెళ్లనా అమ్మా! నే నంతసేపు కూర్చున్నా చెప్పగా మీ అమ్మ రాదు. గుడికి, అటునుండి అటు సినిమాకి, హోటల్‌కి వెళ్లికానీ ఇంటికి రాదేమో. చెట్టాపట్టాలేసుకుని ఈ వయసులోకూడా ఇలా తిరగ గలుగుతున్నారంటే నే ననటం ఎందుకులే" అనేసి వెళ్లిపోయింది.

బరువెక్కిన హృదయంతో భారంగానే అడుగులు వేస్తూ వీథి తలుపు మూసేసింది. మంచంమీద వాలిపోయి తలగడలో ముఖం దాచుకుని దుఃఖం తీరేదాకా ఏడ్చేసింది. పిన్నిగారి మాటలన్నీ పచ్చినిజాలే. అమ్మానాన్న అంటే అభిమానంతో, తమ్ముడిమీద జాలితో తన గురించి ఆలోచించుకోలేదు. తన జీవితం కేవలం ఈ కుటుంబంలో ఒక సభ్యురాలిగానే కరిగిపోతుంది. నూతన వధువై వరునితో ఏడడుగులు నడిచి అతనిలో సగమై పరవశించి సరికొత్త జీవన పథంలోకి కాలూనే సుముహూర్తం ఏది? తాను నమ్ముకున్న వాళ్లే తనకు అన్యాయం చేస్తున్నారు. ప్రేమపాశం, మమత అంటూ తను ఇంటికి అంకితమై పోతున్నకొద్దీ తల్లిదండ్రులే తన నొక మరబొమ్మలా ఉపయోగించుకుంటున్నారు. తనొక పిచ్చివాడికి ఆయా కాదు. ఈ ఇంటికి వంటమనిషి అంతకన్నా కాదు. వీటన్నిటి నుంచి విముక్తి కావాలి. ఈ సంకెళ్లు తెంపుకుని తీరాలి. నాలుగు రోజులుగా చందన మనస్సులో ఇదే మథనం. 'పులిమీద పుట్ర'లా తల్లిదండ్రుల విహారయాత్రలు చందనను మరింత తీవ్రమైన అలజడికి గురిచేశాయి. ఎదిగిన కూతురు ఇంట్లో ఉంటే ఆ తల్లిదండ్రులకు కంటి నిండా నిద్ర కరువే నంటారు. కూతురు పెళ్లి జరిగేదాకా నిశ్చింతగా ఉండలేరట. సుఖసంతోషాలకు దూరమయి పోతారట. అలాటిది వీళ్లు ఎంత గుండె నిబ్బరంతో ఉన్నారు. పేరుకే తనకు పెళ్లిచూపులు. ఏదీ కలిసి రానివ్వరు. ఆలోచనలతో తల పగిలి పోతోంది. తను జీవితంలో ఏదో కోల్పోయింది. ఏదో ఏమిటి....తన జీవితమే పోగొట్టుకుంది.

"చందనా! ఇదేమిటమ్మా భోజనం చేయకుండా పడుకున్నావు. ఒంట్లో నలతగా ఉందా." ఆత్రంగా దగ్గరికొచ్చి ఆప్యాయంగా నుదుటిపైపు చెయ్యి వేసింది తల్లి.

"ఇలా అయితే ఎలాగమ్మా." లాలనగా కూతురు చెయ్యి పట్టుకున్నాడు తండ్రి.

కన్నవారి చేతిస్పర్శ కంపరంగా తోచింది. దిగ్గున లేచి అంది--"నేను బాగానే ఉన్నాను. మీరు వెళితే నేను ఇంట్లో ఉండడం, తమ్ముడ్ని చూసుకోవడం పరిపాటేగా?!"

పద్మావతి, రంజిత్‌లు విస్మయంగా చూశారు. తనకదేం పట్టలేదు. డైనింగ్ టేబుల్ దగ్గర కెళ్లిపోయింది. చందన దేని గురించో కలవరపడుతుంది. అనునయంగా అడిగి తెలుసుకోవాలి. తన చిట్టితల్లి దేనిగురించీ కలత పడ కూడదు. కూతురు పక్కనే కూర్చుంటూ అనుకున్నాడు రంజిత్. ఒక్కసారిగా చందనలో ఇంతమార్పు ఎలా వచ్చింది. తన ఇల్లు, తన



## అబ్బే, అలాక్కాదు!

మహేశ్‌బాబుతో బాలీవుడ్ నటి నమ్రతాశిరోద్కర్ నటించిందో తెలుగు చిత్రంలో. అది విడుదలయ్యాక మహేశ్‌బాబుతో నమ్రతకు ప్రేమసంబంధాలున్నాయని వార్తలు వచ్చాయి. అవి చదివిన నమ్రత దిగ్భ్రాంతురాలై, "ఇదంతా ఎవరు కల్పించి రాస్తారో తెలీదు కానీ, చదువుతుంటే రోతగా వుంది. మహేశూ, నేనూ మంచి ఫ్రెండ్సమి. అట్లాగంటే చిరంజీవి సార్‌తో కూడా నేను చనువుగా వుండేదాన్ని. హైదరాబాదుకు వెళ్లినప్పుడల్లా చిరంజీవి సార్, భార్యాసమేతంగా నన్ను డిన్నర్‌కు రమ్మని ఆహ్వానిస్తుంటారు. వీటిని పక్కకు పెడితే బాలీవుడ్ దర్శకుడు మహేశ్‌మాంజ్రేకర్‌తో కూడా ఏదో వుందనే రాస్తున్నారు. నాకు నిజంగా తలనొప్పనుకోండి!" అంటున్నది. మరింకేముంటుంది?

ఎస్.

తమ్ముడే తన లోకం అన్నట్లు ప్రవర్తించే చందన వింతగా మాట్లాడుతోంది. ఏదో కారణం ఉండి ఉండాలి...వడ్డిస్తూ అనుకుంది పద్మావతి.

తల్లిదండ్రుల ఎదురుగా తను ప్రవర్తించిన తీరుకి తనని తాను తిట్టుకుంది. తనలోని ఉడుకురక్తం మౌనంగా ఉండనీయలేదు. పెల్లుబికే ఆవేశాన్ని అణుచుకోలేకపోయింది. దీని వల్ల ప్రయోజనమేమిటి? అమ్మానాన్న తన విషయంలో ఎంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. తనూ అలాగే పట్టు చిక్కకుండా ఈ సమస్యను పటాపంచలు చేసుకోలేదా! మానవత్వాన్ని మింగేసే విచిత్రమైన ఆలోచన ఆమె మనసులో అంకురించింది. ఆ ఆలోచనకు ఓ రూపం ఇచ్చి అమలు జరపగలిగితే తన బతుకుమాగాణిలో వచ్చని ప్రణయాన్ని పండనీయకుండా పట్టి పీడుస్తున్న చీడ వదలిపోతుంది.

ఓ నిశ్చయాని కొచ్చిన చందన తన సహజ ధోరణిలో జీవించ గల్గుతోంది. తల్లితండ్రుల ప్రయాణ సన్నాహాలు అన్నీ తనే చేస్తోంది. తమ్ముడ్ని ఎప్పటికన్నా మరింత లాలనగా చూస్తోంది.

ఆమె చేయాలనుకున్న ఘోరకృత్యం ఆమెను ఏమాత్రం భయభ్రాంతురాల్ని చేయడం లేదు. ఆందోళనకీ మనసులో తీవ్రమైన అలజడికీ గురి కావడం లేదు. ఆ సమయం కోసం హాయిగా ఎదురు చూస్తోంది. తన తమ్ముడు ఉత్త వెర్రిబాగులాడే కాక శుద్ధ అమాయకుడు కూడ. తనంటే వల్లమాలిన ఇష్టం. 'ప్రేమతో విషమైనా తాగించవచ్చు' అంటారు. అనారోగ్యం పాలైనప్పుడు అమ్మానాన్నా ఎంత బతిమాలినా మాత్ర వేసుకోడు. తను దగ్గరికి తీసుకొని నచ్చ చెప్పి నోటి కందిస్తే చప్పున మింగేస్తాడు. అలాగే గుట్టుగా గుప్పెడు మాత్రలు మింగించేసిందా.... అంతే తన బతుక్కి తగిలిన గుదిబండ మచ్చుకైనా కనబడకుండా మాయమైపోతుంది. ఆపై తన జీవితం తనది. ఇలా ఆలోచిస్తున్న చందన చెవుల్లో తల్లిదండ్రుల సంభాషణ పడింది. తన ప్రస్తావన రావడంతో మెల్లగా వినిపిస్తున్న వారి మాటలు ఆశక్తిగా వినసాగింది.

"రేపే పెళ్లి ముహూర్తం పెట్టించేయండీ. ఎల్లుండే మన ప్రయాణం."

"మరొకసారి ఆలోచిద్దామా, పద్మా! కట్నమే రెండు లక్షలు అడుగుతున్నారు. లాంఛనాల పేరిట వాళ్ల గొంతెమ్మ కోరికల జాబితా క్రోటన్స్ మొక్కలా పెరిగిపోతుందికదా. మధ్యతరగతి వాళ్లం తట్టుకోగలం అంటావా? అలా అనుకునే నేను అమ్మాయితో అనలేదు."

"మీ రనేది ఏమిటి. వాళ్లు చూసి వెళ్లగానే అమ్మాయి ఏమంది. వాళ్లు ఒప్పుకుంటే ఆ అబ్బాయిని చేసుకోవడానికి తనకి అభ్యంతరం లేదని సంతోషంగా చెప్పలేదూ!"

మూడు నెలల క్రితం తతంగం అంతా గుర్తుకువచ్చి, "అవును పద్మా. కానీ కనీసం అయిదు లక్షలైనా సమకూర్చుకోవాలి. మనకి తగ్గ సంబంధం దొరకదంటావా?"

"అబ్బబ్బ...మళ్లా అదే మాట. కిందా మీదా పడి కానిచ్చేద్దాం. తర్వాత మన బతుకులు ఏమౌతాయి అన్న దిగులు పెట్టుకోవద్దండీ."

"నీ ఇష్టం పద్మా! అమ్మాయి సుఖంకంటే మన కేం కావాలి."

ఇక వినలేకపోయింది చందన. నిలువెల్లా కంపించి పోయింది. తనెంత పొరపడింది. దేవతామూర్తుల్లాంటి తల్లిదండ్రుల్ని అపార్థం చేసుకుంది. ఆ రాత్రి నిద్ర పట్టలే దామెకు. తననో ఇంటిదాన్ని చేసేయాలన్న ఆలోచనలతో అమ్మానాన్నలు నిశ్చింతగా నిద్రపోయిన ట్లున్నారు.

రాత్రి అనుకున్న విధంగా సిద్ధాంతి దగ్గరకు బయలుదేరబోయాడు రంజిత్.

"ఒక్కక్షణం ఆగండి నాన్నా" అంది చందన.

"నువ్వు చెప్పేదేదో తర్వాత చెప్పుగాని నాన్నగార్ని ఆపకు. నీ పెళ్లి ముహూర్తం నిర్ణయించేందుకు వెళ్తున్నారు. ఇలాంటి శుభకార్యాలకు వెళ్లేప్పుడు వెనక్కి రాకూడదు."

"అందుకే ఆగమంటున్నా." తల్లి మాటను పూర్తి చేసింది.

చందన చెప్పిన విషయం వింటూ నిశ్చేష్టులై పోయారు ఆ దంపతులు. "నీ నిర్ణయం సరైనది కాదమ్మా" కాస్త తేరుకుని అన్నాడు రంజిత్.

"వాడికోసం నీ పెళ్లి మానుకోవడం ఏమిటి. మేము ఉన్నాంగా."

"నా నిశ్చయానికి తిరుగులేదమ్మా! వాసు నాకు తోడబుట్టాడు. నా తమ్మునికి నేను 'వీడని తోడు' అవుతాను. భర్త, సంసార సుఖం, పిల్లలు... వీటన్నిటి కంటే అక్కగా వాసుని ప్రేమించడంలోనే నాకు సంతృప్తి దొరుకుతుంది" అంది తల్లిదండ్రుల కళ్లలోకి నిశ్చలంగా చూస్తూ.

కూతురు అంత కఠినమైన నిర్ణయం తీసుకోగలదని, ఇంత త్యాగం చేస్తుందని వాళ్ల ఊహకి అందలేదు.

"నువ్వంత పట్టుదలకి పోతే బతుకంతా ఈ రంపపుకోత భరించడం మా వల్ల కాదే తల్లీ" తీక్షణంగా అంది పద్మావతి. "పెళ్లి పెటాకులు లేకుండా కూతుర్ని ఇంట్లోనే ఉంచుకున్నాడు అని లోకం ఆడిపోసుకోవడం ఒక ఎత్తు. ఏ ముద్దూ ముచ్చటా లేకుండా నువ్వు మోడులా పడివుంటే చూడలేం తల్లీ. లేనిపోని ఆలోచనలతో నీ బ్రతుకు పాడుచేసుకుంటావెందుకు." మృదువుగా మందలించాడు రంజిత్.

"కనీసం మీ తర్వాతైనా తమ్ముడ్ని నాతో ఉంచుకోనిచ్చే సహృదయుడు తటస్థపడితే తప్పక చేసుకుంటాను" అనేసింది.

మచ్చలేని మమకారంతో తమ్ముడికి వీడని తోడు కావాలి అనుకుంటున్న కూతుర్ని వారించలేకపోయారు.

తమకన్నా ఎంతో ఎత్తుకు ఎదిగిపోయిన తమ చిన్నారిని అవ్యక్తానురాగాలతో ఆనందభాష్పాలతో అభిషేకించారు. ■